

ఎన్నికల ప్రచారంలో భాగంగా చర్లపల్లి డివిజన్, సోనియాగాంధీ నగర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవిలకు మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న స్థానికులు



మల్లాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

# కారు గుర్తుకు ఓటువేసి.. గెలిపించండి

రామంతాపూర్, నవంబర్ 11 : ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతుంది. పార్టీ అభ్యర్థి, నేతలు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ, కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరుతున్నారు. ఇందులో భాగంగా శనివారం బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మె జార్టీతో గెలిపించాలని కోరుతూ నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. ప్రచారంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బండారి లక్ష్మారెడ్డి గెలవడం ద్వారా ఉప్పల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

**మల్లాపూర్ డివిజన్‌లో..**

మల్లాపూర్, నవంబర్ 11: మల్లాపూర్ డివిజన్‌లో బీఆర్ఎస్ ముమ్మరంగా ప్రచారం నిర్వహించింది. మల్లాపూర్‌లో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి విజయం కోసం నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేశారు. భవానీనగర్, న్యూ భవానీనగర్, గ్రీన్‌హిల్స్‌కాలనీలలో కరపత్రాలను పంపిణీ చేశారు.

**హెచ్‌బీకాలనీ డివిజన్‌లో....**

హెచ్‌బీకాలనీ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ కార్పొరేటర్ జి.శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు హెచ్‌బీ కాలనీ ఫేజ్-2 కాలనీలో గడప, గడపకు ప్రచారం చేశారు. బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ, అధ్యక్ష కార్యదర్శులు చంద్రమోహన్, బాలరాజు, శివాజీ, రాజేశ్, సాయి, రాంచందర్‌రెడ్డి, సంతోశ్, తేజ, సురేశ్, రమేశ్, అమర్, నవీన్, శేఖర్, రమేశ్, మహిళా నేతలు, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా నాచారం డివిజన్‌లోని హెయిర్ కటింగ్ సెలూన్‌లో చిన్నారికి కటింగ్ చేస్తున్న బీఆర్ఎస్ నేత సాయిజెన్ శేఖర్



హెచ్‌బీకాలనీ ఫేజ్-2లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జి.శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

# 'ఉప్పల్' సమగ్రాభివృద్ధికి కృషి

## అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

## బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నేతలు



బీఆర్ఎస్‌లో చేరిన చక్రీపురం కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులతో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

చర్లపల్లి, నవంబర్ 11 : దేశంలో ఏ రాష్ట్రం సాధించని ప్రగతిని సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం సాధించిందని ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చర్లపల్లి డివిజన్‌కు చెందిన చక్రీపురం కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులు శనివారం స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఆధ్వర్యంలో బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఆయన గులాబీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ కృషి చేశారని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలోని కాలనీల సమగ్రాభివృద్ధికి తన వంతు కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ పలు పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు ఎన్నికల మ్యానిఫెస్టో రూపొందించారన్నారు. నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీల్లో నెలకొన్న సమస్యలను గుర్తించామని, ఎన్నికలు పూర్తయిన వెంటనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. బీఆర్ఎస్ చేపట్టిన సంక్షేమం, ఎన్నికల సందర్భంగా రూపొందించిన ఎన్నికల మ్యానిఫెస్టోకు ఆకర్షితులై పలు పార్టీలకు చెందిన నాయకులు, సంక్షేమ సంఘం నాయకులు బీఆర్ఎస్ లో చెరుతున్నారని, ఎన్నికల్లో కారు గుర్తుకు ప్రతి ఒక్కరు ఓటు వేసి తనకు అత్యధిక మెజారిటీ అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేమూరి మహేశ్‌గౌడ్, కాలనీ అధ్యక్షు డు రాఘవరెడ్డి, కార్యదర్శి బుచ్చిరెడ్డి, కాలనీవాసులు పాండు, మాన్‌సింగ్, జగన్మోహన్‌రెడ్డి, వెంకటేశ్, కొండారెడ్డి, సంతోష్, ఎర్రయ్య, లాల్‌సింగ్, వెంకటయ్యగౌడ్, బ్రహ్మం, మహిపాల్‌రెడ్డి, మల్యాద్రి, వెంకటేశ్, రామిరెడ్డి, కమల్‌నాయక్, నర్సింగ్‌రావు, శివ, ఆంజనేయులు, కృష్ణ, అర్జున్, మల్లేశ్, తిరుపతిరెడ్డి, రంజిత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో మాట్లాడుతున్న బండారి లక్ష్మారెడ్డి

# పేద విద్యార్థుల చదువుకు సాయం చేస్తాం..

రామంతాపూర్, నవంబర్ 11 : నాచారంలోని సెయింట్ ఫీటర్ మాడల్ స్కూల్‌లో శనివారం జరిగిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. రాబోయే రోజు ల్లో ఉప్పల్ కు జూనియర్‌కాలేజీ, డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. పేద విద్యార్థుల ఉన్నత చదువుల ఫీజులకు తమ వంతు సహాయం అందిస్తామన్నారు. మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేసి తనను గెలిపించాల న్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఉదయ్ , డైరెక్టర్ స్రవంతి, ప్రిన్సిపాల్ శివాప్రితికా ముత్యం రెడ్డి, సాయిజెన్‌శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకొని సీఎంగా కేసీఆర్ ప్రమాణస్వీ కారం చేయాలని కోరుతూ శనివారం శబరిమలై అయ్య ప్పస్వామి దేవాలయ సన్నిధిలో బీఆర్ ఎస్ నేత రేగళ్ల సతీష్‌రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులు పూజలు చేశారు. అలాగే ఉప్పల్ బీఆర్ఎస్ అ భ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అత్యధిక మెజారిటీతో గెలువాలని వేడుకున్నారు. గురుస్వాములు కేశవ్ పాండే, రుద్రగోని వెంకటేష్ గౌడ్, మామిడి పాపిరెడ్డి,నల్లబాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. - కాప్రా

కాప్రా డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నేత ఎన్.మహేష్ సతీమణి లక్ష్మి మృతిచెందగా.. మృతదేహాన్ని సందర్శించి, సంతాపం వ్యక్తం చేసి.. ఆయనను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి **- కాప్రా**




